## క్లుప్తంగా

### ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి



ఆమనగల్లు: ఆమనగల్లు లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం కల్వకుర్తిలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించనున్నారు. 2024–25 సంవత్సరానికి ఆమనగల్లు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా పసుల లక్ష్మారెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కార్యదర్శిగా దోనాదుల మహేశ్, కోశాధికారిగా నర్సింహ, ఉపాధ్యక్షుడిగా గోవర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎంగలి బాలకృష్ణ, పీఆర్‌ఓగా పాషా, టేమర్‌గా బండెల రామచంద్రారెడ్డి, టేల్ ట్విస్టర్‌గా మోహన్‌రెడ్డి, సలహాదారులుగా సంపత్‌కుమార్, చంద్రశేఖర్, కరుణాకర్‌రెడ్డి, అంజయ్య, సునంద, భిక్షపతి, సత్యం, చంద్రకాంత్‌రెడ్డి, రవికుమార్, సురేందర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్, మహేందర్‌కుమార్‌రెడ్డి, మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాజగోపాల్‌రెడ్డి, చెన్నకిషన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, జూలూరి రమేశ్‌బాబు హాజరు కానున్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి సభ్యులు సకాలంలో హాజరు కావాలని పీఆర్‌ఓ పాషా ఒక ప్రకటనలో కోరారు.

### వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య శిబిరంలో పరీక్ష చేస్తున్న డాక్టర్ దామోదర్‌రెడ్డి

ఆమనగల్లు: లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో తిమ్మరాసిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరాన్ని లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మహేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణ, సంపత్‌కుమార్, చంద్రశేఖర్, దామోదర్‌రెడ్డిలు దాదాపు 600 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు, మధుమేహ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, క్యాంపు చైర్మన్ డాక్టర్ దామోదర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేశ్‌బాబు, చెన్నకిషన్‌రెడ్డి, కార్యదర్శి మహేశ్, కోశాధికారి నరసింహా, సభ్యులు వెంకట్‌రెడ్డి, జంగారెడ్డి, విష్ణువాస్‌రెడ్డి, చేగూరి వెంకటేశ్, పీఆర్‌ఓ పాషా పాల్గొన్నారు.

### భూమిని కేటాయించాలని వినతి



వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు వినతి పత్రం అందజేస్తున్న గౌస్‌పాషా

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్ రెవెన్యూ సర్వే నెంబర్ 247లోని 1.27 ఎకరాల వక్ఫ్ బోర్డు భూమిని ఇతరులకు కేటాయించకుండా, ముస్లింలకు ప్రార్థనలకు కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ మున్సిపాలిటీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఎండీ గౌస్‌పాషా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజమతుల్లా హుస్సేనీని మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ బురాన్, మజర్, షరీఫ్, ముజీబ్‌ఖాన్, మజీద్, అప్రోజ్, నజీర్, ఫెరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### తండా సమస్యలు పరిష్కరించాలని వినతి



ఎంపీఓకు వినతిపత్రం అందజేస్తున్న తండావాసులు

తలకొండపల్లి: మండల పరిధిలో పంచాయతీ పరిధిలోని తండాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని స్థానిక నాయకులు కొర్ర కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ రఘుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కొన్ని నెలలుగా హర్యానాయక్ తండాలో వీధి లైట్లు లేవని వినతిపత్రంలో పేర్కొన్నారు. బోర్ మోటర్ రిపేర్ చేయించాలని, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

# జ్వరాలతో.. జర భద్రం!

- సీజనల్ వ్యాధుల బారిన జనం
- ఫీవర్ వస్తే డెంగీ భయం
- ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి పరుగులు
- డెంగీ నిర్ధారణ యంత్రాలు లేక రోగుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



వైద్యం కోసం వచ్చిన రోగులు

యాచారం: వైరల్ ఫీవర్‌తో మండల ప్రజలు సతమతమవుతున్నారు. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా జ్వరాలు ప్రబలి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వైపు పరుగులు తీస్తున్నారు. 24 గ్రామ పంచాయతీలకు గాను మండల కేంద్రంలో ఒక్కటే సామాజిక ఆరోగ్య కేంద్రం ఉంది. పక్షం రోజుల నుంచి వివిధ గ్రామాల నుంచి సుమారు 150 నుంచి 250వరకూ రోగులు వస్తున్నారు. దీంతో యాచారం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం కిటకిటలాడుతుంది. జ్వరాలు, కాళ్లు, కీళ్ల నొప్పులు, వాంతులు, విరేచనాలతో అత్యధికంగా మంతన్‌గౌరెల్లి, నందివనపర్తి, తాడిపర్తి, నక్కర్తమేడిపల్లి, చింతుల్ల, చింతపట్ల, మాల్, నస్దిక్‌సింగారం, తాడిపర్తి తదితర గ్రామాల నుంచి రోగులు వస్తున్నారు. కొన్ని గ్రామాల నుంచి నిత్యం 50 మందికి పైగా బీపీ, షుగర్ బారిన పడి ఆస్పత్రికి చికిత్సల నిమిత్తం వస్తున్నారు.

**డెంగీ భయం...**

కొద్ది రోజులుగా మండల ప్రజలు జ్వరాలతో బాధపడుతూ ఆస్పత్రికి క్యూ కడుతున్నారు. జ్వరం వస్తే డెంగ్యూ అనుమానం ఎక్కువవుతుంది. దీంతో వైద్యులు ఎక్కువగా రక్త పరీక్షలకు పంపిస్తున్నారు. యాచారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా సంబంధిత పరీక్షలు చేసే యంత్రం మాత్రమే ఉంది. కానీ డెంగ్యూ పరీక్షలు చేసే యంత్రాలు లేకపోవడంతో స్థానిక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తప్పని పరిస్థితుల్లో వైద్యులు ఇబ్రహీంపట్నానికి పంపించడంతో పాటు ఏదైనా ప్రైవేట్ ఆస్పత్రిలో రక్త పరీక్షలు చేయించుకుని వస్తే అవసరమైన మందులు ఇస్తామని తెలియజేస్తున్నారు. యాచారంలో ప్రాథమిక ఆరోగ్యం నుంచి సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ అయిన కూడా సరైన సౌకర్యాలు లేకపోవడంతో రోగులకు ఇబ్బంది తప్పడం లేదు. మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లి, తాడిపర్తి, నక్కర్తమేడిపల్లి, నానక్‌నగర్, మొండిగౌరెల్లి, చింతుల్ల, గునుగల్, గడ్డమల్లయ్యగూడ తదితర గ్రామాల నుంచి వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రికి వస్తే పరీక్షల పేరుతో వైద్యులు ఇబ్బందులు పెడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

### నాలుగైదు రోజుల నుంచి



నాలుగైదు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నాను. యాచారం ఆస్పత్రికి వస్తే రక్త పరీక్షలు చేయించుకోమని అంటున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ అయినప్పటికీ సరైన సౌకర్యాలు లేకపోవడం బాధాకరం.

– ప్రదీప్, తాడిపర్తి

### వైద్యం అందడం లేదు



కాళ్లు, కీళ్ల నొప్పులతో కొద్ది రోజులుగా ఇబ్బంది పడుతున్నాను. ఆస్పత్రికి వస్తే రోగులు అధిక సంఖ్యలో ఉండడంతో సకాలంలో వైద్యులు చూడడం లేదు. జ్వరం వస్తే రక్త పరీక్షలు చేయించాలని అంటున్నారు. ఆస్పత్రికి వస్తే సకాలంలో వైద్య పరీక్షలు చేసే వారు కరువయ్యారు.

– పెంటమ్మ, చౌదర్‌పల్లి

### జ్వరాలతో వస్తున్నారు



వర్షాలు కురుస్తున్న దృష్ట్యా కొద్ది రోజులుగా మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి జ్వరాలు, కాళ్లు, కీళ్ల నొప్పులతో ప్రజలు ఆస్పత్రికి వస్తున్నారు. మలేరియాకి మాత్రమే రక్త పరీక్షలు చేసే యంత్రాలు ఉన్నాయి.

– రాజ్యలక్ష్మి, వైద్యాధికారి, ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం, యాచారం

## ముందస్తు అరెస్టులు బాధాకరం



మంచాల: పోలీసుల అదుపులో ఆశ కార్యకర్తలు

తలకొండపల్లి: తమ సమస్యల సాధనకు ఆశావర్కర్లు, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్, కోఠి చౌరస్తాలో మెరుపు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు కురుమయ్యను తలకొండపల్లిలో, జల్లెల పెంటయ్యను షాద్‌నగర్‌లో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.



పెంటయ్యను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ఆశవర్కర్ల అరెస్టులు**

మంచాల: చలో హైదరాబాద్ అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నామని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఆశ వర్కర్ల సమస్యలపై చలో హైదరాబాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం పోచమోని కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల ముందు కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు పట్టించుకుపోవడం బాధాకరమన్నారు. రజిత, మంజుల, అమృత, సంతోష, స్వరూప తదితరులు అరెస్టయ్యారు.

### శంకరకొండ తండా నాయక్‌గా శ్రీనునాయక్

ఆమనగల్లు: శంకరకొండ తండా నాయక్‌గా శ్రీనునాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శంకరకొండ తండాలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో గిరిజనులంతా సమావేశమై మేడిగడ్డ తండా నాయక్ రవీందర్‌నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తండా నాయక్‌గా ఎన్నికైన శ్రీనునాయక్‌ను గిరిజనులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమర్‌సింగ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు, స్థానిక నాయకులు పత్యానాయక్, పాండునాయక్, శంకర్, రమేశ్ పాల్గొన్నారు.

### అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యాదయ్య

తుర్కయంజాల్: మున్సిపాలిటీ పరిధిలోని తుర్కయంజాల్ రెవెన్యూ సర్వే నెంబర్ 338లోని అక్రమ వెంచర్‌పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య మంగళవారం మున్సిపల్ కమిషనర్ కె. అమరేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పి. శివ కుమార్, పల్లపు శివ తదితరులు పాల్గొన్నారు.

### ఉప తహసీల్దార్‌ను నియమించండి

యాచారం: కొన్ని నెలలుగా యాచారం తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ పోస్టు ఖాళీగా ఉందని, వెంటనే నియమించాలని కలెక్టర్ శశాంకను బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్ కోరారు. మంగళవారం కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ రెండు, మూడు రోజుల్లో యాచారానికి ఉప తహసీల్దార్‌ను నియమిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా యాచారం మండలంలో రెండు వేలకు పైగా భూ సమస్యలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

### సీసీ రోడ్డు పనుల ప్రారంభం

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ ఎంవీఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కమ్మగూడ వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం మేయర్ చిగురింత పారిజాతారెడ్డి ప్రారంభించారు. పనులు త్వరగా పూర్తి చేసి రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గూడెపు ఇంద్రసేనా, డీఈఈ జ్యోతిరెడ్డి, ఆనంద్‌రెడ్డి, అశోక్, శివారెడ్డి పాల్గొన్నారు.

## సమాజ సేవలో భాగస్వాములు కావాలి



అన్నదానం ప్రారంభిస్తున్న చెన్నకిషన్‌రెడ్డి

కడ్తాల్: సమాజ సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతో అన్నదాన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అన్నదానం నిరుపేదలకు, వృద్ధులకు ఆకలి తీర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాబురావు, గోవర్ధన్‌రెడ్డి, గంప శ్రీను, మహేశ్, వెంకటేశ్, బీచ్యా, రాజేందర్‌యాదవ్, లక్ష్మయ్య, తరుణ్‌కుమార్, పీఆర్‌ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు సన్మానం



కడ్తాల్: కార్యదర్శులను సన్మానించిన గడ్డమీది తండా గ్రామప్రజలు, నాయకులు

కడ్తాల్: మండల పరిధిలోని గడ్డమీది తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ తలకొండపల్లి మండల ఖానాపూర్ గ్రామానికి బదిలీ అయ్యారు. అదే విధంగా నూతన పంచాయతీ కార్యదర్శిగా పరమేశ్ బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శితో పాటు నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఇరువురిని గ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ పాండునాయక్, రమేశ్, పత్యా, రవి, లచ్చునాయక్, భాను, లోక్యా ఉన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

కడ్తాల్: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఎంపీడీవో సుజాత అధ్యక్షతన మూడో విడుత మహాత్మగాంధీ జాతీయ గ్రామీణా ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ నిర్వహించారు. ఏప్రిల్ 1, 2023నుంచి 2024మార్చి 31వరకూ, 24 గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనులపై క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీ బృందం పాల్గొన్నారు. అధికారులు ఈ నెల 18 నుంచి 29వరకూ గ్రామాల్లో తనిఖీ చేసిన వివరాలను ప్రజావేదికలో వెల్లడించారు. పంచాయతీల వారిగా డీఆర్పీలు చెప్పిన వివరాలను జిల్లా అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత మాట్లాడారు. నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆధార్‌కార్డును పరిశీలించి, స్థానికంగా ఉంటున్నారా? లేదా? పరిశీలించి జాబ్‌కార్డులు మంజూరు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ సుభాషిణి, ఏపీడీ సక్రియా నాయక్, ఎస్‌ఆర్‌పీ వెంకన్న, పీఆర్‌ఏఈ పరమేశ్, ఏపీవో లలిత, టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

**డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా**



మాట్లాడుతున్న వెంకటేశ్‌గుప్తా

ఆమనగల్లు: అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేయాలని ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా కోరారు. ఆమనగల్లు పట్టణంలో సింగిల్‌విండో కార్యాలయంలో మంగళవారం గంప వెంకటేశ్ గుప్తా మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో రెండో విడత రుణమాఫీ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ శశాంక్‌ను కలిసి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారన్నారు. రుణాలు తీసుకున్న రైతు కుటుంబంలో గ్రూప్ 4 ఉద్యోగులు ఉంటే ఆ కుటుంబానికి రుణమాఫీ కావడం లేదన్నారు. కొందరు రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచకపోవడంతో వారికి కూడా రుణమాఫీ జరగలేదన్నారు. అర్హులైన రుణమాఫీ కాని రైతుల వివరాలను ఆన్‌లైన్ ద్వారా డీసీసీబీ కార్యాలయానికి పంపించామని, ప్రభుత్వం ఆ వివరాలను తీసుకుని రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఆయన కోరారు.

## తహసీల్దార్ కార్యాలయ పనుల పరిశీలన



భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్ షేక్ ముంతాజ్

కడ్తాల్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి తహసీల్దార్ షేక్ ముంతాజ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను, కార్యాలయ గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు.

**తీరనున్న ఇబ్బందులు..**

జిల్లా ఎంపీటీసీల సంఘం మాజీ గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులు పూర్తి కావడంతో త్వరలోనే ప్రారంభిస్తే, కార్యాలయానికి వివిధ భూ సమస్యలతో వచ్చే రైతులతో పాటు, విద్యార్థులకు ఇబ్బందులు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహ, బీచ్యానాయక్, జాహంగీర్‌అలీ, రాజేశ్ తదితరులు ఉన్నారు.

## సైకిళ్లపై పోలీసుల పెట్రోలింగ్



మంచాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

మంచాల: మంచాల మండల కేంద్రంలో ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన ఆదేశాల మేరకు మంగళవారం పోలీసులు సైకిళ్లపై పెట్రోలింగ్ చేశారు. గ్రామంలోని గల్లీలో తిరిగి ప్రజలు శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా మహిళలు చైన్ స్నాచింగ్ విషయంలో చాల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల సీఐ బాబ్యానాయక్, ఏఎస్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేత



తలకొండపల్లి: హేమలతకు ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు

తలకొండపల్లి: అనారోగ్యంతో మృతిచెందిన కాసుగుల జంగయ్య కుటుంబంతో పాటు, భర్త చనిపోయిన పద్మ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారి చిన్ననాటి స్నేహితులు తెలిపారు. మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001–2002 సంవత్సరంలో జంగయ్య, పద్మలతో పది చదివిన చిన్ననాటి స్నేహితులు వారి కుటుంబానికి చేయూతనందించారు. గట్టుఇప్పలపల్లికి చెందిన జంగయ్య బ్రెయిన్ స్ట్రోక్, నరాల బలహీనతలతో బాధపడుతూ మృతిచెందాడు. గట్టుఇప్పలపల్లికి చెందిన పద్మ ఆమె భర్త కర్నెకోట వెంకోభ అనారోగ్యానికి గురై ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న స్నేహితులు జంగయ్య భార్య హేమలతకు రూ.15వేలతో పాటు, క్వింటా బియ్యం, అదేవిధంగా తిమ్మరాశిపల్లికి వెళ్లి స్నేహితురాళ్లు పద్మకు రూ. 35,000, క్వింటా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు, శేఖర్, విజయ్ కుమార్, మార్కెండేయ, పద్మ, యాదయ్య, రాఘవేందర్, కిరణ్ రెడ్డి, పెద్దయ్య, అంజయ్య, సైదులు, బాలస్వామి, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

**ఇంటి నిర్మాణానికి..**



కడ్తాల్: సామగ్రి అందజేసిన లక్ష్మినరసింహారెడ్డి

కడ్తాల్: కోశిక చిన్నయ్య ఇంటి నిర్మాణానికి మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహారెడ్డి సామగ్రి అందజేశారు. గ్రామంలో కొన్ని రోజుల క్రితం రేడియోల యాదయ్య ఇంటి నుంచి లక్ష్మణ్‌జీ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి కోశిక చిన్నయ్య ఇంటి వద్ద రహదారి ఇరుకుగా ఉండటంతో గ్రామ పంచాయతీ పాలకమండలి సలహా మేరకు కొంత ఇంటి స్థలాన్ని ఆయన వదులుకున్నారు. రహదారి విస్తరణకు సహకరించినందుకు చిన్నయ్య ఇంటి నిర్మాణానికి మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహారెడ్డి స్థానిక నాయకులతో కలిసి, రూ.50వేలు విలువ గల నిర్మాణ సామగ్రిని అందజేశారు.

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని మజీద్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 5లక్షల విలువ చేసే మూడు అధునాతన కంప్యూటర్లను కొలిన్స్ఏరోస్పేస్ మంగళవారం యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో అందజేశారు. సంస్థ వాలంటీర్ అరవింద్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ భాస్కర్‌రెడ్డికి అందజేశారు. అడ్మినిస్ట్రేషన్ వర్క్ చేసుకోవడానికి, విద్యార్థుల భవిష్యత్ కోసం ఈ కంప్యూటర్లు దోహదపడతాయన్నారు.